## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:60 | సోమవారం సెప్టెంబర్ 22 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## వాణిజ్య పన్నుల శాఖ చరిత్ర సృష్టించింది

తొలిసారిగా తెలుగులో జీవోల విడుదల
ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బుక్‌లెట్ ఆవిష్కరణ
జీఎస్టీ 2.0 తో పేద, మధ్యతరగతి ప్రజలకు భారీ ఉపశమనం
సామాన్య, మధ్యతరగతి, రైతులు, కళాకారులకు ప్రయోజనాలు
రాష్ట్రానికి రూ. 8,000 కోట్ల ప్రయోజనం, దేశ ఆర్థిక వ్యవస్థకు బలం
ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, ఎంఎస్ఎంఈ రంగానికి ఊతం



2లో..




## దేశ ప్రజలకు ప్రధాని గుడ్ న్యూస్..

### ఇక జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం

- సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కానుందని ప్రధాని మోదీ తెలిపారు.
- జీఎస్టీ మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.
- దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు దేవీనవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతోందని, పేద మధ్య తరగతి వర్గాలకు ఇది డబుల్ బొనంజా అని అభివర్ణించారు. జీఎస్టీతో వన్ నేషన్-వన్ ట్యాక్స్ కలలు సాకరమయ్యాయని అన్నారు. జీఎస్టీ మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

సరికొత్త చరిత్ర సృష్టించేందుకు జీఎస్టీ మార్పులు సహకరిస్తాయని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో దేశంలో రకరకాల పన్నులతో ప్రజల్లో గందరగోళం ఉండేదని, జీఎస్టీ ఆ గందరగోళం నుంచి బయటపడేసిందని చెప్పారు. రేపట్నించి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయని, కొత్త జీఎస్టీ వల్ల ఉత్పత్తిదారులు, వినియోగదారులకు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. 12 శాతం పన్ను ఉన్న 99 శాతం వస్తువులు 5 శాతం పన్నులోకి వచ్చాయని, పేదలు వాడే అనేక వస్తువులపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందని చెప్పారు. 2లో..

### ఆ ట్రాఫిక్ పోలీస్ 'రియల్ హీరో': హోం మంత్రి అనిత



2లో

### కపిలతీర్థంలో తొక్కిసలాట అంటూ వస్తున్న వార్తలు అవాస్తవం: టిటిడి



2లో

## వరద బాధితులకు సాయం

### అందించడంలో ప్రభుత్వం విఫలం:

హైదరాబాద్: వరద బాధితులకు సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సికింద్రాబాద్ పరిధి రాంగోపాల్‌పేట్‌లోని వరద ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. వర్షాలతో ప్రజలు గల్లంతైన పరిస్థితి ఏర్పడటానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఆరోపించారు.



2లో..

## వెయ్యి స్తంభాల గుడిలో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం

- వరంగల్ వెయ్యి స్తంభాల ఆలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి . డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు జూపల్లి, పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభించారు.



### బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం

వరంగల్, సెప్టెంబర్ 21: వరంగల్ వెయ్యి స్తంభాల ఆలయంలో బతుకమ్మ సంబరాలు ఇవాళ(ఆదివారం) ఘనంగా ప్రారంభమయ్యాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభించారు. పూల జాతరకు భారీగా మహిళలు తరలివచ్చారు. బతుకమ్మ సంబరాల నేపథ్యంలో అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.
ప్రకృతి పండగ బతుకమ్మని.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కోరుకుంటున్నాని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మహిళలు దీవించాలని ఆయన ఆకాంక్షించారు. 2లో..

### నా ఫ్యామిలీపై కుట్రలు చేసినోళ్లను వదలిపెట్టా..

భరతం పడతా: ఎమ్మెల్సీ కవిత



2లో..

### హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం



2లో..

### ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యామ్‌పై వాదనలు వినిపిస్తాం: మంత్రి ఉత్తమ్



సూర్యాపేట: ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఆయన పర్యటించారు. పాలకవీడు మండలంలో జవహర్ జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు.

2లో..

### లైంగిక వేధింపుల ఆరోపణలు.. కేఏ పాల్‌పై కేసు నమోదు



హైదరాబాద్: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తనను లైంగికంగా వేధించాడంటూ కేఏ పాల్‌పై ఓ యువతి ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గాజుల రామారంలో..

### కబ్జా చేసినవారిలో నేతలు, ఉన్నతాధికారులు: హైడ్రా కమిషనర్

- హైదరాబాద్‌లోని గాజుల రామారంలో 275 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని, దాని విలువ రూ.13 వేల కోట్లు ఉంటుందని అంచనా.

హైదరాబాద్: గాజుల రామారంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసినవారిలో రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారని చెప్పారు. 40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. 2లో..

### ఇదే నా మరణ వాంగ్మూలం.. మాజీ డీఎస్పీ నళిని బహిరంగ లేఖ



2లో..

# వాణిజ్య పన్నుల శాఖ చరిత్ర సృష్టించింది

మొదటిపేజీ తరువాయి
వాణిజ్య పన్నుల శాఖ చరిత్ర సృష్టించి, మొదటిసారిగా జీవోలను తెలుగులో విడుదల చేసిందని రాష్ట్ర పన్నులు మరియు వాణిజ్య పన్నుల చీఫ్ కమిషనర్ బాబు.ఏ ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్టీ 2.0 కు సంబంధించిన అన్ని జీవోల బుక్‌లెట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించి, సంబంధిత అధికారులతో రాష్ట్ర పన్నుల విధానంపై సమీక్షించారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో జీవోలను తెలుగులో విడుదల చేయడం ప్రారంభించినట్లు తెలిపారు.

జీఎస్టీ 2.0 అనేది కేవలం పన్ను సంస్కరణ కాదని, ఇది ప్రజలే ముందు అనే విధానమని ఆయన అన్నారు. ఇది ఖర్చులను తగ్గిస్తుంది, అనుసరించే విధానాన్ని సులభతరం చేయడంతోపాటు ప్రతి ఇంటిని, రైతులను, విద్యార్థులను శక్తివంతం చేసి వ్యవస్థను బలోపేతం చేస్తుందని వివరించారు. ఈ సంస్కరణల వల్ల అదనంగా దాదాపు ?2 లక్షల కోట్ల ప్రయోజనం లభిస్తుందని అంచనా వేశారు. ప్రత్యేకించి, రాష్ట్ర ప్రజలకు ఈ మార్పు వల్ల ?8,000 కోట్ల ప్రయోజనం లభించనుంది.

సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పిస్తూ, నిత్యావసర వస్తువులపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. వెన్న, నెయ్యి, పనీర్, సబ్బులు, షాంపూ, టూత్‌పేస్ట్, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీ వంటి వాటిపై పన్ను తగ్గింది. అలాగే, పాశ్చరైజ్డ్ పాలు, ప్యాకేజ్డ్ పనీర్, బ్రెడ్ వంటి వాటికి జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు లభించింది.

మధ్యతరగతి వారికి భారీ లాభం చేకూరనుంది. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టీవీలు, ఏసీలు, సిమెంట్ వంటి వాటిపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. స్వీట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీమ్స్‌పై పన్ను 5 శాతానికి తగ్గింది. రైతులకు ఉపయోగపడే ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్లపై జీఎస్టీ 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది.

చేనేత, చేతివృత్తుల వారి ఉత్పత్తులైన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాలపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించడంతో ఎగుమతులు పెరగడానికి అవకాశం లభిస్తుంది. హోటల్ ఛార్జీలు తగ్గడం వల్ల పర్యాటక రంగానికి ప్రోత్సాహం లభిస్తుంది, ఇది ఎంఎస్ఎంఈ రంగానికి, ఉపాధి కల్పనకు బలం చేకూరుస్తుంది. ఆరోగ్యంపై దృష్టి పెట్టి, కొన్ని ప్రాణ రక్షక మందులు, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీని తొలగించారు. ఈ సంస్కరణల వల్ల వినియోగదారులకు ?1 లక్ష కోట్ల వరకు పొదుపు అవుతుందని అంచనా.

ఈ సంస్కరణలు ప్రభుత్వం నిర్దేశించిన పది మార్గదర్శక సూత్రాలైన పేదరికం లేని సమాజం, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యం, ఉపాధి, నీటి భద్రత, రైతు సంక్షేమం, ప్రపంచస్థాయి లాజిస్టిక్స్ అభివృద్ధి, ఇంధన వినియోగంలో ఖర్చు తగ్గింపు, చేతి వృత్తుల అభివృద్ధి, స్వచ్ఛ ఆంధ్ర, డీప్ టెక్ సాంకేతికత వినియోగం వంటి లక్ష్యాల సాధనకు తోడ్పడతాయని బాబు ఏ తెలిపారు.

# ఆ ట్రాఫిక్ పోలీస్ 'రియల్ హీరో': హోం మంత్రి అనిత

మొదటిపేజీ తరువాయి



పేద పిల్లల కష్టాలను చూసి చలించి మానవత్వంతో సహాయం చేసిన ట్రాఫిక్ కానిస్టేబుల్ వెంకటరత్నంను ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశంసించారు. ఓ వైపు విధి నిర్వహణలో నిబద్ధత చాటుతూనే మానవత్వంతో స్పందించి నిరుపేద చిన్నారులకు తన సొంత డబ్బుతో చెప్పులు కొని ఇవ్వడం ఎంతో మందికి స్ఫూర్తిదాయమకన్నారు. పౌర సేవల్లో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు అర్థం చెప్పారంటూ అభినందించారు. కృష్ణా జిల్లా పెనమలూరు ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న వెంకటరత్నం ఓ రియల్ హీరో అని పేర్కొన్నారు. ఆయన అమూల్యమైన సేవలకు హ్యాట్సాఫ్ అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. విజయవాడ పోరంకి ఏరియాలో చోటుచేసుకున్న ఈ సన్నివేశ దృశ్యాలను ఓ వ్యక్తి రికార్డు చేసిన వీడియోను ఆమె షేర్ చేశారు. ఫ్రెండ్లీ పోలిసింగ్ నినాదంతో రాష్ట్రంలో నేరాల రేటు తగ్గిస్తున్న పోలీసుల కృషికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఈ సందర్భంగా హోంమంత్రి పేర్కొన్నారు.




# వరద బాధితులకు సాయం

## అందించడంలో ప్రభుత్వం విఫలం:

మొదటిపేజీ తరువాయి
సీఎం వైఖరి ఆయన హోదాను తగ్గించే విధంగా ఉందన్నారు. బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నాలాల పూడికతీత పనులు చేపట్టాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అంశంపై హరీశ్‌రావు స్పందించారు. బహిరంగంగా కాంగ్రెస్ కండువా మార్చుకుని పార్టీ మారలేదని చెప్పడం సిగ్గుచేటన్నారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో ప్రభుత్వం నిధులు విడుదల చేసి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పంచాయతీలకు నిధులు లేక గ్రామాల్లో పాలన కుంటుపడిందని విమర్శించారు.

# దిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యామ్‌పై వాదనలు వినిపిస్తాం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రేపు దిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యామ్‌పై వాదనలు వినిపిస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో కూలిపోయే కాళేశ్వరం కట్టారని చెప్పారు. దీనిపై విచారణ జరుగుతోందని.. అది పూర్తయిన తర్వాత చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా సాధించి తీరుతామని తెలిపారు.

# గాజుల రామారంలో..

## కబ్జా చేసినవారిలో నేతలు, ఉన్నతాధికారులు: హైడ్రా కమిషనర్

మొదటిపేజీ తరువాయి
అధికారులతో స్థానిక నేతలు కుమ్మక్కై పేదలకు స్థలాలు విక్రయించారని పేర్కొన్నారు. 6 నెలల్లో ఐదుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారన్నారు. కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు వివరించారు.

100 ఎకరాలకుపైగా కబ్జా.. గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతలు

"పేదలు నివసిస్తున్న ప్రాంతాలను హైడ్రా తొలగించట్లేదు. వాణిజ్య షెడ్లు, కాంపౌండ్ గోడలు, గదులు నిర్మించిన వాటిని తొలగిస్తాం. కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకుని కంచె ఏర్పాటు చేస్తాం. రూ.13 వేల కోట్ల విలువైన 275 ఎకరాలకు పైగా భూమిని స్వాధీనం చేసుకుంటాం" అని రంగనాథ్ తెలిపారు.

# మీతో కలిసి నడుస్తా..

## మీకు అండగా ఉంటా: మంత్రి వివేక్

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. మూడు నాలుగు రోజులకు ఒకసారి ఇదే షేక్ పేట్ రోడ్డులో వెళ్తుంటానని.. ఇక్కడి సమస్యలు అన్ని తనకు తెలుసన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన పనుల గురించి జీహెచ్ఎంసీ జోనల్ అధికారిని పిలిచి మాట్లాడుతానని హామీ ఇచ్చారు. షేక్ పేట్?లో చాలా స్లమ్ ఏరియాస్ ఉన్నాయని.. ఇక్కడ ఎక్కువగా పేద ప్రజలు ఉంటారన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఒక్కో డివిజన్ అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు కేటాయించామని తెలిపారు.

# అమ్మవారికి ఒక్కరోజే పూజలు.. ఇక్కడ దసరా వేడుకలు ప్రత్యేకం!

ఆసన్‌సోల్: దసరా శరన్నవరాత్రుల్లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తుంటారు. కానీ, పశ్చిమ బెంగాల్‌లోని ఓ ఆశ్రమంలో మాత్రం ఒక్కరోజులోనే ఈ వేడుకలు ముగుస్తాయి. ఆసన్‌సోల్‌లోని ధేనువా గ్రామంలో తేజానంద బ్రహ్మచారి అనే సాధువు 1937లో దామోదర్ నది తీరాన కాళీకృష్ణ ఆశ్రమాన్ని స్థాపించారు. 1979లో ఆయనకు అమ్మవారు కలలోకి వచ్చారట. అప్పటినుంచి.. మహాలయ అమావాస్య రోజే దుర్గా విగ్రహానికి సప్తమి, అష్టమి, నవమి, దశమి పూజలు నిర్వహించడం ప్రారంభమైంది.

ఆ రోజు నవపత్రిక (తొమ్మిది రకాల పత్రాలు)ను పవిత్ర జలాలతో అభిషేకించి విగ్రహం ముందు ఉంచి, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక్కడ కేవలం జయ, విజయలతో కూడిన అమ్మవారి విగ్రహాన్ని మాత్రమే ప్రతిష్ఠిస్తారు. పూజల అనంతరం నవపత్రికను నిమజ్జనం చేస్తారు. దర్శనం కోసం స్థానికుల విజ్ఞప్తి మేరకు విగ్రహాన్ని మాత్రం అక్కడే ఉంచుతారు. కానీ, ఎటువంటి పూజలు చేయరు. ధేనువాతోపాటు సమీప గ్రామాలు, బంకుడా, పురులియా వంటి జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు ఈ వేడుకలకు తరలివస్తారు.

# కపిలతీర్థంలో తొక్కిసలాట అంటూ వస్తున్న వార్తలు అవాస్తవం: తితిదే

మొదటిపేజీ తరువాయి



తిరుమల: తిరుమలలో తొక్కిసలాట అని, కపిలతీర్థంలో ఏర్పాట్లు చేయలేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని తితిదే తెలిపింది. మహాలయ అమావాస్య సందర్భంగా తిరుపతి కపిలతీర్థం ఆలయం బయట ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో పితృ తర్పణాల కార్యక్రమం జరగడం ఆనవాయితీగా వస్తోందని అందులో పేర్కొంది. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లతో పాటు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. తిరుమలకు ఏమాత్రం సంబంధం లేకపోయినా.. కపిలతీర్థంలో తొక్కిసలాట అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించింది. దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# దేశ ప్రజలకు ప్రధాని గుడ్ న్యూస్..

మొదటిపేజీ తరువాయి
సంస్కరణలతో పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని, అదే విధంగా దేశ ప్రజల పొదుపు కూడా పెరుగుతుందని మోదీ చెప్పారు. అన్ని రాష్ట్రాలతో చర్చించిన తర్వాతే ఇంత పెద్ద సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. దేశంలో కొత్త మధ్యతరగతి వర్గం పెరుగుతోందని, వారికి ఇది ప్రోత్సాహకరంగా ఉంటుందని చెప్పారు. పర్యాటక రంగానికి జీఎస్టీ సంస్కరణలు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. హోటల్స్ సేవలపైనా జీఎస్టీ తగ్గించామని తెలిపారు. సంస్కరణలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిస్తాయని చెప్పారు. జీఎస్టీ తగ్గింపులతో ఎంఎస్ఎంఈలు లాభపడతాయన్నారు.

మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి

ప్రధాని మంత్రి ఈ సందర్భంగా మరోసారి మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశం సమృద్ధిగా ఉండాలంటే దేశీయ ఉత్పత్తులే వాడాలని సూచించారు. మన ఉత్పత్తుల నాణ్యత దేశ గౌరవాన్ని మరింత పెంచుతోందని, నాగరిక్ దేవోభవన అనే మంత్రంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

# వెయ్యి స్తంభాల గుడిలో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి
తెలంగాణ ఉద్యమంలో అందరినీ ఏకం చేసింది బతుకమ్మ పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 'గతంలో మన సంస్కృతిని గుర్తించలేదు, ధ్వంసం చేశారు. బతుకమ్మకు రెండు వందల ఏళ్ల చరిత్ర ఉంది' అని జూపల్లి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు.ఏడాదికొకసారి వచ్చే బతుకమ్మకు చాలా చరిత్ర ఉందని మంత్రి సీతక్క అన్నారు. 'కాకతీయుల కాలం నుంచి బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నాం. చెరువులకు మొక్కుకునే ఆనవాయితీ మనది. ఆడబిడ్డలు కష్టసుఖాలు పంచుకునే సందర్భం బతుకమ్మ. మన పండుగలకు సైంటిఫిక్ రీజన్ ఉంది. పూర్వీకులు ఇచ్చిన ఆచారాలు, సంప్రదాయాలు కాపాడుకుందాం' అని సీతక్క అన్నారు.తెలంగాణ పచ్చగా ఉండాలని మహిళలు దీవించాలని మంత్రి కొండా సురేఖ కోరారు. కనివిని ఎరుగని రీతిలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కొండా సురేఖ 'చిత్తూ చిత్తూల బొమ్మ' అంటూ బతుకమ్మ పాట పాడగా.. మంత్రి సీతక్క, ఎంపీ కావ్య, మేయర్ గుండు సుధారాణి, గద్దర్ కూతురు వెన్నెల, మహిళలు కోరస్ ఇచ్చారు.

# నా ఫ్యామిలీపై కుట్రలు చేసినోళ్లను వదలిపెట్టా..

## భరతం పడతా: ఎమ్మెల్సీ కవిత

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: బతుకమ్మ పండుగ వేళ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. నా ఫ్యామిలీపై కుట్రలు చేసినోళ్లను వదలిపెట్టనని.. భవిష్యత్?లో వాళ్ల భరతం పడతానని హెచ్చరించారు. కేసీఆర్ స్వగ్రామం చింతమడకలో ఆదివారం (సెప్టెంబర్ 21) జరిగిన ఎంగిల పూల బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు డప్పు చప్పుళ్లు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు గ్రామస్థులు, మహిళలు.

చింతమడక గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిన్నారామ్ ముత్యం ఇంట్లో తోటి మహిళలతో కలిసి పాటలు పాడుతూ కవిత బతుకమ్మను పేర్చారు. అనంతరం మహిళలు, గ్రామస్తులతో కలసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. చింతమడక ఇచ్చిన ధైర్యంతో తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రమంతా తిరిగానని గుర్తు చేసుకున్నారు. కుటుంబానికి దూరమైన బాధలో ఉన్న నాకు చింతమడక అండగా నిలిచిందని కవిత భావోద్వేగానికి గురయ్యారు. ప్రత్యేక పరిస్థితుల్లోనూ తనను ఆదరించారని చింతమడక గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ సిద్దిపేట రావాలంటే కేజీఎఫ్?లోకి వెళ్లినట్లు ఆంక్షలు పెడుతున్నారని కానీ ఇక్కడ ఎవరి ఆంక్షలు పని చేయవని హాట్ కామెంట్ చేశారు. కొంతమంది సిద్దిపేట, చింతమడకను సొంత ఆస్తిలా చూస్తున్నారు. కానీ ఏ ఊరు.. ఎవ్వరి జాగీరు కాదు. మళ్లీ మళ్లీ సిద్దిపేట, చింతమడకకు వస్తా. ఆంక్షలు పెడితే ఇంకా ఎక్కువగా వస్తానని హెచ్చరించారు కవిత. నన్ను నా కుటుంబానికి దూరం చేశారు.. నా కుటుంబంపై కుట్రలు చేసిన వాళ్లను వదలిపెట్టనని అన్నారు. చంద్రుడి లాంటి కేసీఆర్?కి కూడా మచ్చ తెచ్చారని ఫైర్ అయ్యారు. బతుకమ్మ పండగ వేళ కేసీఆర్ సొంతూర్?లో కవిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావును ఉద్దేశించే కవిత పరోక్షంగా విమర్శలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

# హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్, నాగోల్, మన్సూరాబాద్, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, రామోజీ ఫిల్మ్‌సిటీ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడ్డారు. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై పలు చోట్ల వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి.రాగల 3 రోజులు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అదే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. ఈనెల 25 నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. ఆ అల్పపీడనం దక్షిణ ఒడిశా.. ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈనెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 27 నాటికి అదే ప్రాంతంలో వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని వివరించారు.

# ఇదే నా మరణ వాంగ్మూలం..

## మాజీ డీఎస్పీ నళిని బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి
భువనగిరి: తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన డీఎస్పీ నళిని రాష్ట్ర ప్రజలకు రాసిన బహిరంగ లేఖ సంచలనంగా మారింది. 'మరణ వాంగ్మూలం' అంటూ ఫేస్‌బుక్‌లో ఆమె పోస్టు చేశారు. తన ఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా ఆందోళనకరంగా ఉందని, రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నానని లేఖలో పేర్కొన్నారు. " నా జీవితం ముగియబోతోంది. సాయం కోసం నేను సీఎంకు పెట్టిన దరఖాస్తు బుట్టదాఖలైంది. ఇప్పటి వరకు నన్ను ఏ నాయకుడూ సన్మానించలేదు. నేను చనిపోయాక రాజకీయ లబ్ధి కోసం నా పేరు వాడుకోవద్దు. ప్రధాని మోదీని కలవలేకపోయాను. నా మరణానంతరం నా లక్ష్య సాధన కోసం మోదీ ఏమైనా చేయాలి. నేను స్థాపించిన వేదామృతం ట్రస్టుకు సాయం చేయాలి. వచ్చే జన్మలో మోక్ష సాధన కోసం ప్రయత్నిస్తా." అని నళిని తన లేఖలో పేర్కొన్నారు.

# కులం అనేది మనసుకి బిగించిన సంకెళ్లు

- చేతులకు సంకెళ్లు వేస్తే అవి ఆర్థికపరమైనవి,వాటిని తెంచుకోవచ్చు
- కాళ్లకు వేస్తే అవి రాజకీయపరమైనవి విరగగోటొచు
- మనసుకి వేసిన సంకెళ్లను తెంచాలంటే వర్ణ వ్యవస్థని బద్దలుకొట్టాలి
- పెరియార్ రామస్వామి





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.21) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 232వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా లకవత్ భీమ్లా నాయక్ (ప్రెసిడెంట్,సప్తగిరి కాలనీ,నారపల్లి) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.లకవత్ భీమ్లా నాయక్ మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న ప్రతి ఒకరు బాబాసాహెబ్ కి రుణపడి ఉండాల్సిన అవసరం ఉంది.ఎందుకంటే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన భారతదేశాన్ని నిలపెట్టిన ఘనుడు బాబాసాహెబ్ అని చెప్పారు.భారత దేశంలో 18 డిగ్రీలు చదివిన వ్యక్తి,ప్రపంచంలోని 60 దేశాల రాజ్యాంగాలని చదివి భారతదేశంలోని అని వర్గాలకి,కులాలు అత్యున్నతమైన స్థానాన్ని ఇచ్చి ప్రతి ఒక పౌరున్ని సమానమైన హక్కులని పొందుపర్చిన వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబెడ్కర్.భారత రాజ్యంగా పీఠిక లో ఉన్నా స్వేచ్ఛ,సమానత్వం,సౌబ్రాతత్యం ప్రతి పౌరుని హక్కు అని తెలియజేసారు.భారత రాజ్యాంగంలో అగ్రవర్ణాల్లోని పేదలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హక్కులు కోసం పొందుపర్చిన ఆర్టికల్స్ ని ప్రస్తావించి వాటి ఉపయోగాలు తెలియజేసారు.భారత దేశంలో ఉన్న సబండ వర్గాలకి న్యాయం చేసిన మహోన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబెడ్కర్.మహిళలకు రిజర్వేషన్ తో మహిళలు అభ్యునతకి పోరాడిన వ్యక్తి అంబెడ్కర్ అని చెప్పారు.ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికి ధన్యవాదాలు చెప్పారు.ఈరోడ్ వెంకట రామస్వామి 17 సెప్టెంబర్ 1879 న జన్మించాడు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజున 146వ జయంతిని జరుపుకోవడం జరిగింది.పెరియార్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేకల దాస్(అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్), కే.నర్సింగ్ రావు, బండారి రాందాస్ (అధ్యక్షుడు,అంబేద్కర్ యువజన సంఘం,ఇ డబ్లు ఎస్ కాలనీ),పద్ధియా నాయక్,టి రాంచందర్,టి మంచా నాయక్,తాల్కా రాములు,ఎల్ శంకర్,మీసాల రాజేష్ కుమార్,డి ఆనంద్,ఎస్ కృష్ణం రాజు,ఇ విష్ణు,జి ప్రవీణ్,ప్రసాద్,తృప్తి,అభింద్య తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటి ఎల్కతుర్తి మండల ఉపాధ్యక్షులుగా పొన్నంబొయిన మధుకర్.



**జనసముద్రం న్యూస్ 21 సెప్టెంబర్ 2025. ఎల్కతుర్తి మండలం.**

సమాచార హక్కు చట్టం ఎల్కతుర్తి మండల ఉప అధ్యక్షుని గా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన పొన్నంబొయిన మధుకర్ నీ నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ కమిటీ ప్రజల కులాలు ప్రవేశించేందుకు మరియు సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పౌరులకు లభించాల్సిన ప్రయోజనాలను పొందడంలో సహాయపడేందుకు కృషి చేస్తుంది ముఖ్యంగా శివ శక్తి అసూ శక్తి రంగాలలో పనిచేస్తున్న ప్రజల గృహ కుటుంబ సమస్యలు పరిష్కరించేందుకు మరియు వారి సంక్షేమానికి నిబద్ధతగా పనిచేస్తుంది ఈ సందర్భంగా తన నియామకం పట్ల పొన్నంబొయిన మధుకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్టం చేయడంలో మరియు ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించడంలో తన పూర్తి సేవను అంకితం గా ఉపయోగించుకుంటానని తెలిపారు అదేవిధంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ కి, రాష్ట్ర అధ్యక్షులు సురా స్రవంతికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరా గాంధీ త్యాగఫలమే ఎస్టీ రిజర్వేషన్లు :దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 నల్గొండ జిల్లా.దేవరకొండ**

ఎస్టీ రిజర్వేషన్లు అమలు చెసి నేటికి యాభై వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా నేడు హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డు వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి బంజార సంఘం జాతీయ నాయకులు రవీంద్ర నాయక్,రాష్ట్ర శాసన సభ డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,రైతు కమిషన్ చైర్మన్ కొందండ రెడ్డి తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అడవులలో నివసించే గిరిజనుల దయనీయ స్థితిని అర్థం చేసుకొని, గిరిజన సమాజానికి వెలుగులు నింపాలనే సంకల్పంతోనే భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తు చేశారు. ఈ రిజర్వేషన్ల వల్ల గిరిజనులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో విశేషమైన మార్పులు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా కొన్ని విచ్ఛిన్న శక్తులు గిరిజన సమాజాన్ని విభజించి తమ రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. గిరిజనులు ఇలాంటి శక్తుల మాటలు నమ్మకుండా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. గిరిజనుల శక్తి ఐక్యతలోనే ఉందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా గిరిజన సమాజానికి విద్య, ఉపాధి, రాజకీయాల్లో మరింత అవకాశాలు కల్పించేందుకు గిరిజనులంతా సంఘటితంగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సంఘం జాతీయ అధ్యక్షులు ధరావత్ రవీందర్ నాయక్, మహుబాబాద్ పార్లమెంట్ సభ్యులు బాల్ రాం నాయక్, శాసన సభ డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్, రైతు కమిషన్ చైర్మన్ కొందండ రెడ్డి,శాసన మండలి సభ్యులు అద్దంకి దయాకర్, బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**(జనసముద్రం న్యూస్) 21/9/2025**

గత శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో నిర్మల్ నుండి బైంసా హైవే రోడ్డు పైన లారీ నిలబడి ఉన్నందున చీకటిలో ఆగీ ఉన్న లారీ కనపడలేదు మోటార్ వైకిల్ పైన రోజు వారి దినచర్య బండరాళ్లు కొట్టుకొని ఇంటికి వెళుతున్న షేక్ హుస్సేన్ %ం/శీ%. షేక్ లాల్ మొహమ్మద్ తన స్వగ్రామమైన కొత్తలోలం ఇంటికి వెళు తుండగా జరిగిన దుర్ఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి స్వగ్రామం లోలంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు జనాజ నమాజ్ చేయించి సమాధి చేయబడింది లారీని ఏరియా పోలీస్ స్టేషన్ దిలావర్పూర్ కు పోలీసులు తీసుకువెళ్లి దర్యాప్తు చేస్తున్నారు మరణించిన షేకు హుస్సేన్ కు 12 సంవత్సరాల కుమార్తె ఏడు సంవత్సరాల కుమారుడు ఉన్నారు పిల్లలు అనాథలుగా భార్య విధవరాలుగా అవటానికి కారణమైన లారీ యజమాన్యం తగిన పరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన లారీ పైన తగు చర్య తీసుకుని న్యాయం చేయాలని మృతుడి భార్య కోరడం జరిగింది.

# బతుకమ్మ పండుగ నాడు బోసిపోతున్న పల్లెలు..!!



**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా( సెప్టెంబర్ 21)**

ఎవరు మమ్మల్ని నమ్ముతలేరు..ఒక్క రూపాయి అప్పు పుడ్తలేదు అంటూ పంచాయతీ కార్యదర్శుల ఆవేదన పండుగ ఏర్పాట్లకు నిధులు మంజూరు చేయాలని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు వినతి పత్రం అందజేసిన పంచాయతీ కార్యదర్శులు

# మట్టూరి రాజా ను పరామర్శించిన డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 21,**

ఇటీవల కాలు ఫ్యాక్చర్ అయి ఖమ్మం లోని శస్త్ర చికిత్స చేయించుకున్న మట్టూరి రాజా ను ఆయన నివాసంలో మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు గారు మరియు డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు గారు కలిసి పరామర్శించారు ఆరోగ్య విషయాలు మరియు కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు మట్టూరి రాజా ను పరామర్శించిన వారిలో కోట రాకేష్ ,18 వ వార్డు కాంగ్రెస్ నాయకులు బాహాటం శ్రీనివాస రాజు వనజ , చేబ్రోలు భాస్కర్ రావు గారు గుగులోత్ కృష్ణ నాయక్ జనసముద్రం న్యూస్ ప్రతినిధి కందుకూరి నరేష్ గద్దల కళ్యాణ్ లు ఉన్నారు

# ఘనంగా విజ్ఞాన్ విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు.

- విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థాపకులు నడిపల్లి ప్రభాకర్ రావు.

**జనసముద్రం న్యూస్ 21 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**






ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలోని విజ్ఞాన్ విద్యాలయంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల సాంప్రదాయ పండుగను పురస్కరించుకొని విద్యార్థినులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, పాఠశాల ఆవరణాన్ని ఉత్సవ వాతావరణంగా మార్చేశారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మ చుట్టూ విద్యార్థినులు పాటలు పాడుతూ, చిందులు వేస్తూ సందడి చేశారు. విద్యార్థులు కోలాట నృత్యాలు, ఆటపాటలతో కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థాపకులు నడిపల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ,బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి అద్దం పట్టే వేడుక. చిన్నారుల్లో సాంస్కృతిక అవగాహన పెంపొందించడమే కాక, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు, రాధ,కరస్పాండెంట్ సుధీర్ రావు, గీతా శ్రీ, ఉపాధ్యాయులు రాణి ,షహనాజ్, రాశి, శ్వేత, ఆసిఫా విద్యార్థినీ విద్యార్థులు,తల్లితండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# జలపాతంలో యువకుడు గల్లంతు



**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, సెప్టెంబర్ 21:**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని కొంగల గ్రామ అటవీ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ దూసలపాటి లొద్ది జలపాతం వద్ద ఆదివారం విషాద ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన మహాన్వేష్ (18) తన ఎనిమిది మంది స్నేహితులతో కలిసి జలపాతం సందర్శించడానికి వెళ్లాడు. సెల్ఫీ తీసుకుంటూ ఉండగా కాలు జారి లోతైన నీటిలో పడిపోయాడు. స్నేహితులు సహాయం కోసం అరుస్తూ స్థానికులకు సమాచారం అందించారు. వెంటనే అటవీ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ టీంను సహాయంగా తీసుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. కొంతసేపటి శోధన తరువాత యువకుడి మృతదేహాన్ని బయటికి తీశారు. ఈ ఘటనతో అక్కడ ఉన్నవారు కన్నీటి పర్యంతమయ్యారు. అధికారులు ఈ జలపాతం పర్యాటకులకు నిషేధిత ప్రాంతం అని హెచ్చరిస్తూ, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి మానుకోట జిల్లా ఘనంగా నిర్వహించినారు



**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21**

మహాబూబబాద్ జిల్లా పద్మశాలి సంఘం, జిల్లా అధ్యక్షులు, ,వేముల వెంకన్న ఇంటి ఆవరణలో స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ రాష్ట్రం సాధన కోసం తొలి, మలి దశ పోరాటంలో కీలక భూమిక పోషించిన ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ 13 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన... పద్మశాలి సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మరియు జిల్లా అధ్యక్షులు, వేముల వెంకన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నారాయణ తొర్రూరు అధ్యక్షులు రాష్ట్ర బాధ్యులు కోటా వెంకటేశ్వర్లు రాష్ట నాయకులు, కూరపాటి వెంకటేశ్వర్లు , పట్టాభి లక్ష్మయ్య మరియు జిల్లా, మండల దిగజార్ల శ్రీనివాస్ రాపోలు శ్రీనివాస్ సామల నాగేశ్వరరావు కాముని కుమారస్వామి దాసరి నరేందర్ నాయకులు,.. పోప జిల్లా అధ్యక్షులు బుధరావు శ్రీనివాస్.. ప్రధాన కార్యదర్శి వేముల రవీందర్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంతు పురుషోత్తం తదితరులు.. పాల్గొన్నారు...

## కొండ లక్ష్మణ్ బాబు గారి 13వ వర్ధంతి ఘనంగా నివాళులు ...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

కొండ లక్ష్మణ్ బాబు గారి 13వ వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణం రాజీవ్ గాంధీ చౌరస్తా నందు యాదాద్రి జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో కొండ లక్ష్మం బాబూజీ కి ఘనంగా నివాళి అర్పించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహా నాయకులు భువనగిరి నియోజకవర్గానికి మొదటి ఎమ్మెల్యేగా హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల వారికోసం కృషి



చేసిన గొప్ప వ్యక్తి భువనగిరి ఐటిఐ తీసుకోవచ్చిన మహానుభావుడు అమాలీల కోసం కార్మికుల కోసం కష్టజీవుల కోసం ఎంతగానో తపించి వారి యొక్క అభివృద్ధికి కృషి చేశారు తెలంగాణ రాష్ట్రం కోసం1969 తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ప్రారంభించిన మొదటి వ్యక్తి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని రాజీనామా చేసి ఉద్యమానికి స్ఫూర్తినిచ్చినాడు తెలంగాణ వచ్చేవరకు ఎలాంటి పదవిని తీసుకోకుండా పోరాటం చేసిన నిస్వార్థ అభ్యుదవాది అందరు కూడా కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాల కొరకు అందరం కలిసి పని చేయాలని నిస్వార్థంగా ఎలాంటి లాభాబీక్షలు లేకుండా ప్రజల కోసం పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ పాల్గొని కొండ లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాల కోసం పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మశాల కమిటీ చైర్మన్ మంచు కంటి కృష్ణమూర్తి, రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజర్ పిట్టల బాలరాజ్, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ సేవా అధ్యక్షులు ఠాకూర్ ప్రకాష్ జితేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్, తదితరులు పాల్గున్నారు.

## యూరో కిడ్స్ ప్రీ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.21) జనసముద్రం న్యూస్**



నారపల్లి యూరోకిడ్స్ ప్రీ స్కూల్ వారు నిర్వహించిన దాండియా ఈవినింగ్ కార్యక్రమం జిఎంజి ది బాక్స్ క్రికెట్ వైష్ణవి కన్స్ట్రక్షన్స్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంగీతం,నృత్యం మరియు వేడుకలతో నిండిన రంగు రంగుల,ఆనందకరమైన దాండియా మరియు గర్బా బీట్‌లతో నవరాత్రి పండుగ



ఉత్సాహాన్ని పిల్లలతోపాటు తల్లిదండ్రులు కలిసి బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క పండుగ ఘనంగా జరుపుకుంటూ పిల్లలలో మన సంస్కృతి,సాంప్రదాయాలు గురించి ప్రతి పిల్లలకు తెలవాలని ప్రతి పండుగను ఈ విధంగానే నిర్వహిస్తు వస్తున్నామని వారన్నారు.స్కూల్ పిల్లలతోపాటు తల్లిదండ్రులు మరియు టీచర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

## శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, మహా మాయి దేవి విశేషపూజలు, అన్న ప్రసాద వితరణ.

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 21 జన సముద్ర దినపత్రిక ఉప్పరి ఇంచార్జ్:-**

శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లో భద్రపద మాస మహాలయ అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి, బిక్షపతి, రాజగోపాల చారి, శ్రీనివాస్, విజయ్,ప్రశాంత్,పవన్, చోల్లేటి బ్రహ్మచారి,శ్రీనివాస్,శ్రీధర్,ప్రణవ్,రోహన్, పాలేర్ల గోపి,సతీష్, శ్రీనివాస్, దాసోజు ప్రవీణ్,శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు పనేంధర్,శామీర్పేట్ హనుమంత్ రెడ్డి, ఆకుల ఋషికేష్, నమ శ్రవణ్, శరత్,శ్రీనివాస్ గౌడ్, దువ్వ రమేష్,కృష్ణ రెడ్డి,పాలకూర్ల శ్రీనివాస్, నటరాజ్, సాగర్, ప్రవీణ్,కృష్ణ రెడ్డి, జగన్,



యాపురం శ్రీనివాస్, గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్, మహేష్, జగన్, బిక్షపతి, రామ్ ప్రకాష్, గోపి చారి, పసుపు నేటి రమేష్, వెంకటయ్య, కుమార్, భాస్కర్, చారి, పాపయ్యగౌడ్, గురువయ్య గౌడ్, రాజు, సందీప్, మహేష్ కుమార్, భవాని శంకర్, లక్ష్మణ్, సంతోష్ కుమార్, బంటి, శ్రీను, శ్రీనివాస్ గౌడ్, గణేష్ గౌడ్, యది గౌడ్, వెంకటేష్, తదితర



భక్తులు పాల్గొన్నారు.

## తప్పెట్ల పవన్ పార్థదేహానికి పూలమాలవేసి నివాళులర్పించినా

- **ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21**



మహబూబాబాద్ మండలం, మల్యాల గ్రామానికి చెందిన తప్పెట్ల పవన్ మృతి చెందగా వారి పార్థదేహానికి పూలమాలవేసి నివాళులర్పించినా మహబూబాబాద్ శాసనసభ్యులు డా!! భూక్య మురళి నాయక్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ పట్టణంలో 35వ సబ్ జూనియర్ అంతరిల్లా కబడ్డీ పోటీలు

- **ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచన మేరకు కబడ్డీ క్రీడాకారులకు జెర్సీలు అందజేసిన చందంపేట మాజీ ఎంపీపీ ఏడ్పుల గోవింద్ యాదవ్**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 నల్గొండ జిల్లా. దేవరకొండ**

దేవరకొండ.జెడ్ పి. హైస్కూల్ మైదానంలో 35వ అంతర్జిల్లా సబ్‌జూనియర్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ కోసం నల్గొండ జిల్లాలోని 33 మండలాలకు సంబంధించిన బాల-బాలికల ఉన్నత పాఠశాలల జట్ల ఎంపిక పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్



బాలునాయక్ సూచనల మేరకు, చందంపేట మాజీ. ఎంపీపీ ఏడుపుల గోవింద్ యాదవ్. ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పోటీలను అధికారికంగా ప్రారంభించిన మాజీ ఎంపీపీ ఏడుపుల గోవింద్ యాదవ్, కబడ్డీ ఆటలో ప్రతిభ కనబరుస్తున్న బాలబాలికలకు డ్రెస్‌లు (టీ షర్టులు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మారుమూల ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గం, నల్గొండ జిల్లా కబడ్డీ ఆటలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని,



క్రీడాకారుల అభివృద్ధికి తనవంతు ఆర్థిక సహాయ సహకారం ఎప్పటికీ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముచర్ల ఏడుకొండలు యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, హనుమ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు. ఎన్ వి టి. తదితరులు పాల్గొన్నారు.

## పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయండి

- **పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శిబట్టు చైతన్య**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21**





మహబూబాబాద్ జిల్లా ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ ) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 25 26 తారీకులలో సూర్యాపేట జిల్లా కోదాడ టౌన్ లో రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది. నిర్మాణం పని విధానం కామ్రేడ్ బండారు ఐలయ్య- పి వై ఎల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, మతం పాసిజం అంబటి నాగయ్య ం విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు ంకామ్రేడ్ జేవీ చలపతిరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, నిరుద్యోగ సమస్యంకామ్రేడ్ గౌని ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల జీవిత చరిత్రుకామ్రేడ్ మధు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. కావున యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం.

## అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి





- **అంబేద్కర్ తన యొక్క జ్ఞానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారు**
- **కనకబోయిన రాజమల్లేష్ మాజీ హై స్కూల్ చైర్మన్**

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.21) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 14వ వారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ హై స్కూల్ చైర్మన్ కనకబోయిన రాజమల్లేష్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రాజమల్లేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి జ్ఞానమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి ఉన్నత చదువులు చదివి,ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. అంబేద్కర్ తన యొక్క జ్ఞానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారు అని అన్నారు.నేటి యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ప్రజలందరూ ఈ జ్ఞానమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబు,మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, ఎమ్మార్పీఎస్ బీబీనగర్ మండల మాజీ అధ్యక్షులు మొల్గరం పాండు,ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు చిన్నగల్ల అశోక్,మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ భూషపాక మల్లేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కాడిగల్ల సురేష్,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద ఉప్పలయ్య, చిన్నగల్ల లక్ష్మీనారాయణ, మంద శ్రీశైలం, బొడ్డు శివ బాబు,మంద భాస్కర్, బొడ్డు భాస్కర్, శివగల్ల రాజు,చిలకగూడెం బాలరాజు, చిన్నగల్ల శ్రీ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నివారణకు ఆర్థిక సహాయం

**వెల్దండ,సెప్టెంబర్,22(జనసముద్రం న్యూస్)**



వెల్దండ మండల కేంద్రంలో కోతుల బెడద నివారణ కోసం సింగల్ విండో డైరెక్టర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్ 25 వేల రూపాయల ఆర్థిక సాయంని అందజేశారు ఆదివారం వెల్దండ మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగిన కోతల బెడద నివారణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు కోతల బెడద నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై యువకులతో చర్చించారు ఈ సందర్భంగా యువకుల అభ్యర్థన మేరకు వెంకటయ్య గౌడ్ వ్యక్తిగతంగా 25 వేల రూపాయల నగదును కోతుల బెడద నివారణ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్ర శ్రీను ముదిరాజ్ కు అందజేయడం జరిగింది. కోతుల బెడద నివారణ కోసం వెల్దండ గ్రామస్తులు స్వచ్ఛందంగా సాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీ మంగళ్ళ మైసమ్మ ఆలయంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించిన చింతల సుదర్శన్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.21) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలోని శ్రీశ్రీ మంగళ్ళ మైసమ్మ దేవాలయంలో అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు,దేవస్థాన కమిటీ సభ్యులు మరియు,నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి షాక్ బిఆర్ఎస్ పార్టీ లో బారీగా చేరికలు”

- బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం
- కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి.
- స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ..
- నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది.
- నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.
- ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.
- ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు.
- నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి.
- వివిధ వర్గాల ధర్నాలు, నిరసనలతో హోరెత్తింది. ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడింది.
- ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం
- పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా



- స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి
- రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది
- రైతులు ఇబ్బంది పడుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది.
- కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది
- రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం
- రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు కట్టుడు తప్ప ఎం చేసాడు సమాధానం ఉందా
- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21 నల్గొండ జిల్లా.దేవరకొండ**

బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం నేరడుగొమ్ము మండలం ధర్మారేఖ్య తండాకు చెందిన 100మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.సమక్షంలో చేరారు. పార్టిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ 22నెలల పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు.నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు



కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు.నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు.రాష్ట్రమంతా వివిధ వర్గాల ధర్నాలు, నిరసనలతో హోరెత్తింది. ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపడింది.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు.స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు.22 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్.బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు.మహిళలకు 2500 అన్నడు. ప్రతి మహిళకు 25వేల బాకీ పడ్డడు అని తెలిపారు.బతుకమ్మ చీరెలు అన్నడు, 500 ఇస్తడు అన్నడు ఎగ్గొట్టిండు అని అన్నారు వృద్ధులకు 4వేల పింఛన్ ఇస్తా అని మాట తప్పిండు ఇచ్చే రెండు వేల పింఛన్ కూడా రెండు నెలలు ఎగ్గొట్టిండు అని గుర్తు చేశారు.పింఛన్లు దగా రైతులకు బోనస్ దగా,రుణమాఫీ దగా,తులం బంగారం దగా,విద్యార్థులకు జాబ్స్ దగా,మహిళలకు 2500 దగా, అన్నీ దగా ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండు అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామ గ్రామాన చర్చలు పెట్టాలి. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలి అని పిలుపు నిచ్చారు.రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది ఆయన గుర్తు చేశారు.రైతులు ఇబ్బంది పడుతున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టు ఉంది అని తెలిపారు.కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది అని ఆయన తెలిపారు.రైతు రాజ్యం కాదు కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు కట్టుడు తప్ప ఎం చేసాడు సమాధానం ఉందా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిషేక్ నాయక్,మాజీ సర్పంచ్ చెన్న నాయక్, బషీర్,తదితరులు ఉన్నారు.

# పామిడిలో రేపటి నుండి శ్రీమత్ వాసవి కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలు



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 22 (పామిడి)**

ఈనెల 22వతేది సోమవారం నుండీ వచ్చే నెల 2వ తేది గురువారం వరకు పామిడి శ్రీమత్ వాసవి కన్యకా ప్రమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆర్య వైశ్య సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. రోజు అమ్మవారికి ఒక అలంకారం, రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉదయం 11గంటలకు, రాత్రి 8.30గంటలకు పూజలు ఉంటాయని తెలిపారు. 22న బాల త్రిపురసుందరి,23న అన్నపూర్ణ, 24న గాయత్రి దేవి 25న కాత్యాయనీ దేవి, 26న లలిత త్రిపుర సుందరి దేవి, 27న ధనలక్ష్మి, 28న గరుడ వాహన సేవ 29న సరస్వతి 30న మహిషసుర మర్థిని, అక్టోబర్ 1న రాజరాజేశ్వరి అలంకరణ తో అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తారు. రెండున ఉదయం హోమం సాయంత్రం 7గంటలకు విజయలక్ష్మి అలంకరణ తో కేరళ డ్రమ్ము వాయుధ్యాలు, చెక్క భజనలతో గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు.

# తుమ్మల ఓబులేసు మాతృమూర్తి మృతదేహానికి నివాళి అర్పించిన సురేంద్రా రెడ్డి

**రామాపురం, జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 21:-**



రామాపురం మండలం చిట్లూరు గ్రామం ఏకిలపల్లె లో టిడిపి నాయకుడు తుమ్మల ఓబులేసు మాతృమూర్తి అనారోగ్య కారణాల వలన చనిపోయిన విషయం తెలుసుకొని సింగల్ విండో ప్రెసిడెంట్ గాలివీటి సురేంద్రా రెడ్డి, నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి రామలక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి రామకృష్ణ గౌడ్ తుమ్మల ఓబులేసు ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున కిరణ్ శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు కూటమి ప్రభుత్వం పాడికట్టింది- సిపిఐ, ఏఐఎస్ఎఫ్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 22:-**




మదనపల్లెలో ఏఐఎస్ఎఫ్,సిపిఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం పాడికట్టిందని ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలను పి4 ముసుగులో సి4 (కార్పొరేటైజేషన్, కమర్షిలైజేషన్, కమ్యూనలైజేషన్, సెంట్రలైజేషన్) విధానాలతో నడుపుతూ పేదలకు వైద్యాన్ని దూరం చేస్తోందని ఆయన ఆరోపించారు. పిపిపి అంటే ప్రైవేట్ కాదని ప్రభుత్వం చెబితే, ఆసుపత్రుల్లో అన్ని సేవలు ఉచితంగా అందించాలన్నారు. 81 వేల కోట్లను బనకచర్ల ప్రాజెక్టుకు కేటాయిస్తూ, మెడికల్ కళాశాలలకు 8 వేల కోట్లు ఖర్చు పెట్టలేకపోవడం అన్యాయమన్నారు. పి4 విధానం అంత మంచిదే అయితే అమరావతినే అప్పగించాలంటూ ప్రశ్నించారు. ప్రజా అవసరాలు అన్నింటినీ పి4 పద్ధతుల్లోకి మార్చేసిన ప్రభుత్వం, చివరికి ప్రభుత్వాన్నే ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, నాయకులు రెడ్డి, నరేష్, దేవా విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ దుర్మరణం

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 22:-**



ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ దుర్మరణం పాలైన విషాదకర ఘటన శనివారం రాత్రి మదనపల్లి మండలంలో జరిగింది. తాలుక సీఐ కళా వెంకటరమణ కథనం ప్రకారం సీటీఎంకు చెందిన మురళి భార్య గీర్వాని (60)కి సీటీఎం వద్ద ఓ కల్యాణ మండపం ఉంది. అక్కడికి వచ్చిన ఆమె ఇంటికి నడచి వెలుతుండగా మదనపల్లె నుంచి తిరుపతికి వెళుతున్న ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని ఆమె అక్కడికక్కడే దుర్మరణం చెందింది. మృతదేహాన్ని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.

# కపిల తీర్థం వద్ద తొక్కిసలాట

**జనసముద్రం న్యూస్, తిరుపతి, సెప్టెంబర్ 22:-**



తిరుపతి సమీపంలోని కపిల తీర్థానికి భక్తులు భారీగా పోటెత్తటంతో తొక్కిసలాట జరిగింది. ఈరోజు మహాలయ అమావాస్య సందర్భంగా కపిలతీర్థంలో పిండాలు, తర్పణాలు వదిలేందుకు భక్తులు తరలి వచ్చారు. అయితే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయక పోవడంతో ఆలయంలోకి వెళ్లే మార్గంలో తొక్కిసలాట జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానుండటంతో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

# మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ తో పాటు పితృదేవతలు పూర్వికులను గుర్తు చేసుకోవడం సాంప్రదాయం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:21**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ పండుగ మహాలయ అమావాస్య లేదా భాద్రపద అమావాస్యతో ప్రారంభమవుతుంది ఆడబిడ్డలు బతుకమ్మను పేర్చడానికి ముందు రోజే పొలాలు చెట్లు గట్లు తిరుగుతూ అందమైన రంగు రంగుల పూలను కోసి తీసుకువచ్చి మొదటి రోజున బతుకమ్మను పేర్చి పూలలో ప్రధానంగా తంగేడు గునుగు తామర చామంతి పూలు బంతి పూలు సీత జడలు ఎక్కువగా ఉపయోగిస్తారు మొదట తంగేడు పూలు అమర్చిన తర్వాత రంగుల ఆధారంగా ఇతర పూలను అమరుస్తారు అయితే ముందు రోజే తెంపుకొచ్చిన ఈ పూలను వాడిపోకుండా నీటిలో వేసి ఉంచుతారు ఇలా చేయడం వల్ల పూలు నిద్ర చేస్తాయి అని ఆచారం అందుకే వీటితో అమర్చే బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ అని అంటారు అలాగే పితృ పక్షం మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ మొదటి రోజు వేడుక జరుపుకుంటూ ఈ రోజున చాలా మంది తమ పితృదేవతలు పెద్దలను పూర్వీకులను గుర్తు చేసుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి ఆ తర్వాత భోజనం



చేసి బతుకమ్మను తయారు చేస్తారు ఈ ఎంగిలి పూల బతుకమ్మ మధ్యలో గౌరీ దేవి అమ్మవారిని చేర్చి నైవేద్యం సమర్పిస్తారు అలాగే ప్రత్యేకంగా తయారు చేస్తారు ఈ నైవేద్యంలో నువ్వులు బియ్యం పిండి నూకలు కలిపి తులసి ఆకులు వక్కలు వంటివి నైవేద్యంగా గౌరీ దేవి అమ్మవారికి సమర్పిస్తారు తెలంగాణలో పెత్ర అమావాస్య అని కూడా పిలుస్తారు ఈ రోజున గునుగు తంగేడు పట్టుకుచ్చు బంతి చామంతి వంటి రకరకాల పూలతో బతుకమ్మ పేర్చి మహిళలంతా ఒకచోట



చేరి ఆడి పాడడం సంప్రదాయం అయితే ఇలా తొలిరోజున పేర్చిన బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ గా పేర్కొంటారు ఎంగిలి పూల బతుకమ్మ ను పేర్చే ముందు రోజు నుంచే ఆడవాళ్ళు చెట్లు పై కనిపించిన అందమైన రంగు రంగుల పూలన్నీ కోసి తెచ్చి పెట్టుకుంటారు అది మాత్రమే కాదు పూలకు ఉన్న ఆకులు కాడలు తెంచడం కోసం కత్తెర లేదా నోటితో వాటిని కట్ చేస్తారు అంటే ఎంగిలి చేసినట్టు అర్థం వస్తుంది అని మహిళల ఆత్మ విశ్వాసం పండుగలు సాంప్రదాయాలు సంస్కృతులు మన జీవన విధానానికి ఎల్లవేళలా తోడుగా ఉంటాయని మహిళలు అంటున్నారు.

# ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ను కలిసిన కారంపూడి పట్టణ టిడిపి నాయకులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 21**

మాచర్ల పట్టణంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాలను కారంపూడి పట్టణ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎంపీ ని కలిసిన వారిలో కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, టిడిపి నాయకులు చప్పిడి రాము పలువురు ఉన్నారు.



# కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ వారి స్వగృహం నందు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అందుగుల రాములు తదితరులున్నారు.



# ఆర్డిటీ సంస్థను ఆగిపోకుండా పరిరక్షణకు ఆందోళనలు చేస్తాం....

- కేంద్ర మంత్రి అమిత్ షాకు తీర్మానాన్ని చేసిన వినతిని సర్పంచులు పంపిన వైనం.
- ఆ సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధించాల్సిందే.
- ఎఫ్ సి ఆర్ ఎ, ను రిజిస్ట్రేషన్ వెంటనే ప్రకటించాల్సిందే. .
- గ్రామ సచివాలయం అధికారులుకు తీర్మానం కాపీ వినతిపత్రం సమర్పించారు.
- మండలంలోని 13 గ్రామ సర్పంచులు ఏకగ్రీవంగా తీర్మానం..

**కుందుర్పి, సెప్టెంబర్ 21, జన సముద్రం న్యూస్**

అనంతపురం జిల్లాలో పేదలను ఆదుకోవడంలో కల్పతరువుగా మారిన ఆర్ డి టి సంస్థను ఆగిపోకుండా పరి రక్షణ కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతాని మండల జెఏసి




నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం వెంటనే మండలంలోని గ్రామ సర్పంచులు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ను వారు డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని 13 గ్రామ సర్పంచులు ఆ గ్రామ పంచాయతీలోనూ ఆర్డిటి సంస్థను ఎఫ్ .సి. ఆర్. ఏ, పునరుద్ధించాలని, తద్వారా ఎఫ్ సి సి ఆర్ ఏ ను రిజిస్ట్రేషన్ నెంబర్ వెంటనే ప్రకటించాలని నిరసనగా , మండలంలోని 13 గ్రామ పంచాయతీ సర్పంచులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు. ఈ క్రమంలోని ఆ తీర్మానాన్ని కేంద్ర హెూం మంత్రికి అమిత్ షాకు రిజిస్టర్ పోస్టు చే తంతి తపాలా కార్యాలయంలో కవర్ ద్వారా చేరవేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ తీర్మానం కాపి వినతి పత్రంను ఆయ గ్రామాల సచివాలయం అధికారులుకు అందజేశారు.ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. ఈనేపథ్యంలో సేవా ఆర్ డి టి , సేవ అనంతపురం జిల్లా, పేదల పెన్నిధి ఆర్డిటి సంస్థ, అంటూ వారు నినాదాలు చేశారు. ఆ సంస్థను వ్యవస్థాపకుడు ఫాదర్ పెర్రర్ 1969లో అనంతపురం జిల్లాలో పేదలను ఆదుకోవడంలో కల్పతరువుగా నిలవడానికి బాసటగా స్థాపించారు. .ఆ సంస్థ పేద ప్రజలకు కోసం విద్యా సంస్థల,ను వైద్యం,కూడు,గూఢు,గుడ్డ, ఆహార వస్తువులను దివ్యాంగులుకు పించను వసతి, క్రీడ స్థలాలు, ఇలా ఎన్నో హితోధిక సేవలును చేరవేసి పేదల హృదయాల్లో చిరస్థాయిగా గూడుకట్టుకుంది. బడుగు,బలహిన, వర్గాలు కోసం ఆసంస్థ చేర వేసిన సేవలు మరువలేనివి కొనియాడారు. ఒక మాటలో చెప్పాలంటే ఆర్ డి టి సంస్థ, అభివృద్ధి సంస్థ ఇంచు మించు ప్రభుత్వాలకు సమాంతరంగా పనిచేస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు అన్నారు. కేంద్రం ప్రభుత్వం ఆర్, డి,టె, సంస్థ ను యస్,సి,ఆర్,ఎ ,రినివల్ చేయడంలో ఉదాసీనంగా వ్యవహరించడం తగదన్నారు. కుందుర్పి మండలం సేవ్ ఆర్డిటి జేఏసీ కమిటీ వారు నాయకులు, వివిధ గ్రామాల గ్రామ సర్పంచ్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వచ్ఛ గుడివాడ రూపకల్పన దిశగా అడుగులు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.22.**

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు నిర్వహించిన వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాము పారిశుద్ధ్య కార్మికుల కృషి ఫలితంగా....రోడ్లపై చెత్త వేసే ప్రదేశాలు 90% తగ్గాయి.... దోమలను నిర్మూలించడంలో సక్సెస్ అయ్యాం... ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నాం స్వచ్ఛ గుడివాడకు కష్టపడే కార్మికుల ఆరోగ్య సంరక్షణ బాధ్యత మాది..... పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి.... స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గతానికి భిన్నంగా ప్రస్తుత సీజన్లో దోమలను నిర్మించడంలో సక్సెస్ అవ్వడమే కాక ప్రజల నుండి ప్రశంసలు కూడా అందుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. గుడివాడ పట్టణం కైకాల సత్యనారాయణ కళామందిర్ లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన ఆరోగ్యశాఖ, అంగన్వాడి శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించిన ఎమ్మెల్యే రాము... పారిశుద్ధ్య కార్మికులకు అందిస్తున్న వైద్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు మరియు



కార్మికులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర... స్వచ్ఛ గుడివాడ ప్రతిజ్ఞలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు గత ఏడాదిగా మన అందరం చేస్తున్న కృషికి ప్రశంసలు దక్కుతున్నాయని.... ముఖ్యంగా ప్రస్తుత సీజన్లో దోమలు తక్కువగా ఉన్నాయని ప్రజలే చెప్పడం మనందరం సాధించిన విజయానికి నిదర్శనమన్నారు. గతంలో దోమలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడం మున్సిపల్ కార్మికుల కృషి ఫలితమేనని ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చిన తొలి ఆరు నెలల్లో పారిశుద్ధ్య మెరుగుకు తీసుకున్న చర్యలు అంతంతమాత్రంగానే సక్సెస్ అయ్యాయని.... కానీ గత ఆరు నెలలుగా తీసుకున్న చర్యలతో పట్టణంలో చెత్త వేసే ప్రదేశాలు 90% తగ్గిపోయాయని ఎమ్మెల్యే రాము చెప్పారు. రోడ్లపై చెత్త లేకుండా చేసినప్పుడే స్వచ్ఛ గుడివాడ సాకారం అవుతుందని.... ఆ దిశగా మరిన్ని చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉంటూ.. రోడ్లపై విచ్చలవిడిగా ప్లాస్టిక్ పడి వెయ్యవద్దంటూ ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. కార్మికుల కృషి ఫలితంగా స్వచ్ఛ గుడివాడ దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. పారిశుధ్య కార్మికులు ఎంత ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు అంత సేవ చేయగలుగుతారని, కార్మికుల ఆరోగ్య పరిరక్షణను మా బాధ్యతగా తీసుకుంటామని ఎమ్మెల్యే రాము అన్నారు. కార్మికులు తమ ఇబ్బందులపై అధికారులను లేదా తనను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. అనంతరం శిబిరంలో పరీక్షలు చేయించుకున్న కార్మికులకు ఎమ్మెల్యే రాము మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాసరావు, మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్యసాయి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ జోగానంద, డాక్టర్ జాన్ డేవిడ్, డాక్టర్ సుష్మ, పలువురు మున్సిపల్ అధికారులు, పెద్ద సంఖ్యలో పురపాల సంఘ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఈనెల 22వ తేదీ సోమవారం నుండి ప్రారంభం కానున్న... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.21.**

గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో.... శరన్నవరాత్రుల ప్రచార పత్రికల ఆవిష్కరించిన టిడిపి నేతలు ఈ ఏడాది విశేషంగా 11 అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు: దేవాదాయ శాఖ అధికారులు శ్రీ భీమేశ్వర, గౌరీ శంకర స్వామి వారి దేవాలయాల్లో 26,27 తేదీల్లో మహా చండీ హెూమం... 22వ తేదీ సోమవారం నుండి శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గుడివాడ పట్టణంలో ప్రాముఖ్యత కలిగిన శ్రీ భీమేశ్వర స్వామి, శ్రీ గౌరీ శంకర స్వామి, శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయాల్లో జరగనున్న శరన్నవరాత్రి మహెూత్సవాల ప్రచార పత్రికలను.... ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో దేవాలయాల ధర్మకర్తల కమిటీ సభ్యులతో కలిసి సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, వెనిగండ్ల రామకృష్ణ (నాని) ఆదివారం ఉదయం ఆవిష్కరించారు. దేవాలయాల్లో పూర్తి చేసిన ఉత్సవాల ఏర్పాట్లను ధర్మకర్తల కమిటీ సభ్యులు.... టిడిపి నాయకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఈ.వో కందుల గోపాలరావు మాట్లాడుతూ... ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ మూడో తేదీ వరకు దేవాలయాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవ వేడుకలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఏడాది అమ్మవారు విశేషంగా 11 అలంకారాల్లో



భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఈనెల 26వ తేదీన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవాలయంలో... 27వ తేదీన శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవాలయాల్లో చండీ హెూమ పూజలు నిర్వహిస్తున్నామన్నారు. సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో వాడవాడల శరన్నవరాత్రి మహెూత్సవాలు వైభవంగా జరగాలని,ప్రజలందరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు చల్లని దీవెనలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భీమేశ్వర దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు చిన్నా, శ్రీ గౌరీ శంకర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ నేరుసు బోసు, శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానం కమిటీ చైర్మన్ అంగడాల సతీష్, దేవాలయాల ధర్మకర్తల కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికిన కారంపూడి టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 21**

స్వర్ణఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు మాచర్ల కి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హెలిప్యాడ్ వద్ద కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ స్వాగతం పలకటం జరిగింది. ఈ సందర్భంగా సిఎం బాలకృష్ణని వెన్నుతట్టి ప్రోత్సహించారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవానికి ఎంపీ ఆహ్వాన పత్రిక.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి కి ఆహ్వాన పత్రికను అందజేసిన ద్వారకాతిరుమల ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమణ రాజు,సూపరింటెంట్ నగేష్ తదితరులున్నారు.



# సొసైటీ చైర్మన్ కి చిరు సత్కారం చేసిన సీనియర్ నాయకులు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఆదివారం నల్లజర్ల లో జరిగిన సొసైటీ చైర్మన్ రావూరి రమణ ఆత్మీయ సమావేశానికి హాజరైన ద్వారకా తిరుమల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇమ్మడి వెంకట రత్నాజీ మరియు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు కలిసి ఆయనకు శాలువా కప్పి సత్కరించారు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# పల్నాడు జిల్లా కలెక్టర్ ను కలిసిన మాచర్ల టీడీపీ మహిళా నాయకులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 21**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన నూతన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ను మహిళా నాయకులు పచ్చిపాల అనురాధ మరియు పలువురు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా వారితో కలెక్టర్ సెల్ఫీ ఫోటోలు దిగారు.



# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపిన కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్ మాచర్ల, సెప్టెంబర్ 21**



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొని మాచర్ల మున్సిపల్ కార్యాలయానికి 50కోట్లు,100 పడక గదుల హాస్పిటల్ కి శ్రీకారం చుట్టి వరాల జల్లు కురిపించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు కి, మాచర్ల నియోజకవర్గాన్ని వేగంగా అభివృద్ధి వైపు నడుపుతున్న శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి,ఈ కార్యక్రమంను విజయవంతం చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలు అందిరికీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు

**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట :సెప్టెంబర్ 21:**

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 66 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ఐబీ విశ్రాంత భవన్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేస్తూ సేవల%శీ%దిస్తున్నారని కొనియాడారు. అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యమని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమమే ఇందుకు నిదర్శనమన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తుందని వివరించారు. ఎమ్మెల్యే ఆరోగ్యంగా ఉండాలని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఆరీఫ్, మండలాధ్యక్షులు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, నాయకులు రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, కంది మోహన్, గుత్తికొండ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



